తొలిరోజు 9,135 మొక్కల పంపిణీ : జడ్సీ

శేరిలింగంపల్లి సర్కిల్‌లో మొక్క నాటి నీరు పోస్తున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి

మియాపూర్, ఆగస్టు 5 : శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం సోమవారం ప్రారంభించినట్లు జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 9 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సోమవారం జడ్సీ ఉపేందర్‌రెడ్డి శేరిలింగంపల్లి సర్కిల్‌లో ఎమ్మెల్యే గాంధీ, అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తన కార్యాలయంలో జడ్సీ ఈ కార్యక్రమ నిర్వహణపై అధికారులతో ఫోన్‌లో సమీక్షించారు. జోన్ వ్యాప్తంగా తొలి రోజు 9,135 మొక్కలను పంపిణీ చేసినట్లు జడ్సీ తెలిపారు. రహదారులను శుభ్రపరిచి కాలనీల్లో పేరుకున్న వ్యర్థాలను తొలగించామన్నారు. 6 శ్మశాన వాటికల్లో పరిశుభ్రత చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. జోన్ వ్యాప్తంగా 8,309 ఇండ్లను సందర్శించి దోమల నివారణ చర్యలు చేపట్టినట్లు, 46 చెరువులు కుంటల్లో ఫాగింగ్ చేయించామని, 17 కమ్యూనిటీ హాళ్లలో పరిశుభ్రత చర్యలు తీసుకున్నట్లు జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

ఎంపీఈడీ పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 5 : ఓయూ పరిధిలోని ఎంపీఈడీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఫలితాలను www. osmania. ac.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

మొక్కలు నాటి కాపాడుదాం..

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- అంతటా 'స్వచ్ఛదనం- పచ్చదనం

కేపీహెచ్‌బీ కాలనీలో మొక్క నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, తదితరులు



బాలానగర్ :దిల్‌ఖుశ్‌నగర్‌లో మొక్కలు నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 5 : భవిష్యత్ తరాలు భూమిపై మనుగడ సాగించాలంటే.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం 'స్వచ్ఛదనం- పచ్ఛదనం' కార్యక్రమంలో భాగంగా కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యత లోపించడం వల్లే అనర్థాలు సంభవిస్తున్నాయని, ప్రకృతిని కాపాడుకోవాలంటే పచ్చదనాన్ని పెంచుకోవాలన్నారు. నగరంలో కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని అందరూ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో డీసీ రమేశ్, యూబీడీ డీడీ పద్మనాభం, ఏఎంహెచ్‌వో సాల్మన్‌రాజ్, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కార్యదర్శి రాజేశ్ రాయ్, సురేశ్‌రెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

- కూకట్‌పల్లి డివిజన్‌లో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.
- బాలాజీనగర్ డివిజన్‌లో స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ పగుడాల శిరీష ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, జయరాజ్, రాజేంద్రప్రసాద్, భాస్కర్‌రావు, సుశీల్, లీడర్‌బాబు, వీరేశం అధికారులు టీకే ప్రభాకర్, సీవో సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు : ఎమ్మెల్యే మాధవరం

బాలానగర్ : మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. సోమవారం బాలానగర్ డివిజన్ దిల్‌ఖుశ్‌నగర్‌లో డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. అదేవిధంగా స్థానికంగా జరుగుతున్న నాలా అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు పర్యావరణ పరిరక్షణ అందించాల్సి బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ జోనల్ హెడ్ మోహన్‌రెడ్డి, కూకట్‌పల్లి సర్కిల్ డీసీ కృష్ణయ్య, యూబీడీ వింగ్ మేనేజర్ రఘువీర్‌రెడ్డి, ఈఈ గోవర్ధన్‌గౌడ్, డీఈ బాలకిషన్, ఏఎంహెచ్‌వో మమత,జలమండలి డీజీఎం ఖాజా, ఏఈ రషీద్, సూపర్‌వైజర్ నాగరాజు, దిల్‌కుశ్‌నగర్ అధ్యక్షుడు అబ్దుల్ ముజీబ్, జీఎస్ మహ్మద్ జాబేర్,తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో రోడ్డును శుభ్రం చేస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

సుభాష్‌నగర్ డివిజన్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఉప కమిషనర్ నర్సింహ, మాజీ కార్పొరేటర్ బి.సురేశ్‌రెడ్డి, తదితరులు

ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో కార్పొరేటర్ జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బందితో కలిసి పలు మొక్కలు నాటి నీరు పోశారు. ఎంఎంఆర్ గార్డెన్ రోడ్‌లో జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఎస్ఆర్పీలు, ఎస్ఎఫ్ఏ, కాలనీవాసులు రాంబాబు, రాజ్‌కుమార్, మీనాక్షి, అరుణాకర్, మల్లేశ్‌యాదవ్, చందు యాదవ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

- ఫతేనగర్ డివిజన్ గౌతంనగర్ పాతవిమానాశ్రయం రోడ్డులో వ్యర్థాలను జీహెచ్ఎంసీ సిబ్బందితో స్థానిక కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ తొలగింపజేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ, సీఓ ఇందిర, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్ మున్సిపాలిటీలో...

దుండిగల్ : మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాన్ని సోమవారం స్పెషల్ ఆఫీసర్ బాబుమోసెస్ ప్రారంభించారు. అనంతరం కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు, వార్డు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. స్వచ్ఛదనం-పచ్ఛదనంపై విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణరావు, కౌన్సిలర్లు, మేనేజర్ సునంద, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి.సాత్విక్, వార్డు ఆఫీసర్స్, మహిళా సంఘాల సభ్యులు, వార్డు కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి అధ్యక్షతన కమిషనర్ రామకృష్ణరావు, ఎస్ఈ సత్యనారాయణ, మేనేజర్ పవన్ కుమార్, కార్పొరేటర్లతో కలిసి 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రగతినగర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 'స్వచ్ఛదనం-పచ్చదనం'లో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్పొరేటర్లు విజయలక్ష్మి, దివాకర్, సురేష్‌రెడ్డి, పావనీజగన్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
- గాజులరామారం సర్కిల్, సూరారం (129) డివిజన్ పరిధి షాపూర్‌నగర్‌లో జరిగిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో సర్కిల్ ఉపకమిషనర్ మల్లారెడ్డి, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ పాల్గొన్నారు. మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం'లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

మాదాపూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛదనం- పచ్చదనం' కార్యక్రమంలోప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని వార్డు కార్యాలయంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి పాల్గొని మాట్లాడారు.

- హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధి మదీనాగూడ ఈర్ల చెరువును స్థానిక కార్పొరేటర్ వి. పూజితగౌడ్‌తో కలిసి జగదీశ్వర్‌గౌడ్ సందర్శించారు.జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో దోమలు, క్రిమికీటకాల నివారణకు ఎంఎల్ఓ(మస్కిటో, మలేరియా ఆయిల్)ను చెరువులో చల్లారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సురేష్ నాయక్, సయ్యద్‌గౌస్, మహిపాల్ యాదవ్, నారాయణరెడ్డి, వెంకట్రామిరెడ్డి, ముక్తర్, అశోక్, కృష్ణ, సర్దార్, శ్యామ్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాల మనుగడకు పచ్చదనం అవసరం : ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్ : భవిష్యత్‌తరాల మనుగడకు పచ్చదనం అవసరమని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో రెండు మొక్కలు నాటి సంరక్షించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కోరారు. సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 130 సుభాష్‌నగర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ బి.సురేశ్‌రెడ్డి, డీసీ నర్సింహతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి,ఏఎంఎహెచ్ఓ భార్గవ్, సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

- కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కమిషనర్ శ్రీహరితో పాటు కౌన్సిలర్లు, అధికారులు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారం భించారు. ప్రభుత్వ పాఠశాలలు, బస్తీల్లో పోస్టర్లు ఆవిష్కరించి ప్రజలకు అవగాహన కల్పించారు.

సమష్టి కృషితోనే స్వచ్ఛదనం- పచ్చదనం

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి డివిజన్‌లో మొక్క నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, జెడ్సీ ఉపేందర్‌రెడ్డి, డీసీ రజనీకాంత్‌రెడ్డి

శేరిలింగంపల్లి, ఆగస్టు 5: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో అందరి భాగస్వామ్యం అవసరమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ డోయాన్స్ కాలనీలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, సర్కిల్ ఉప కమిషనర్ రజనీకాంత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కాలనీవాసులకు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఎస్ఈ శంకర్, ఈఈ శ్రీనివాస్, యూబీడీ డైరక్టర్ అనిల్, మేనేజర్ విక్రమ్‌చందా, కాలనీవాసులు పాల్గొన్నారు.

గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డి వార్డు కార్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంజయ్, డీఈ విశాలాక్షి, ఏఈ జగదీశ్ పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ పరిసరాలు : ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్ : ప్రజలందరి భాగస్వామ్యంతోనే ప్రతి కాలనీలో పచ్చదనం పెంపొందుతుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో హైదర్‌నగర్ డివిజన్‌లో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, డీసీ కృష్ణయ్య, కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు, మియాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, డీసీ రజనీకాంత్‌రెడ్డి, లింగంపల్లి డివిజన్‌లో జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి సహా ఇతర అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ డివిజన్ల నాయకులు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కొండాపూర్ డివిజన్ పరిధిలో..

కొండాపూర్ : డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి సర్కిల్ ఏఎంసీ శ్రవణ్ కుమార్ రెడ్డితో కలిసి స్థానిక కార్పొరేటర్ షేక్ హమీద్‌పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు వార్డు కమిటీ సభ్యులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : కొంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కమిషనర్ శ్రీహరి

దుండిగల్ : మున్సిపాలిటీ పరిధిలో ర్యాలీలో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ బాబుమోసెస్, కమిషనర్ సత్యనారాయణరావు, తదితరులు

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్సీ

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు సమస్యలను విన్నవిస్తున్న ప్రజలు

దుండిగల్,ఆగస్టు 5 : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్‌లోని కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం : సీడీపీఓ

తల్లిపాల ప్రాముఖ్యతను బాలింతలకు వివరిస్తున్న సీడీపీఓ రేణుక

కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 : జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డ సెక్టార్ అంగన్‌వాడీ కేంద్రం -2లో సోమవారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమం జరిగింది. సీడీపీఓ రేణుక, సూపర్‌వైజర్ కృష్ణప్రియ హాజరై బాలింతలు, తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి పాలు తాపించడం వల్ల వారి ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. తల్లులు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వప్న, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ల మూసివేత



వాటర్‌ప్లాంట్‌ను మూసివేస్తున్న మున్సిపల్ సిబ్బంది

జగద్గిరిగుట్ట, ఆగస్టు 5 : జగద్గిరిగుట్ట డివిజన్ మఖ్దూంనగర్ భగత్‌సింగ్ మార్గ్‌లో అక్రమంగా నిర్వ హిస్తున్న వాటర్ ప్లాంట్లను సోమవారం మున్సిపల్ అధికారులు మూసివేశారు. ఒకే ప్రాంతంలో మూడు ప్లాంట్లు ఉండటంతో నీటిసమస్య తలెత్తుతోందని స్థానికులు ఫిర్యాదు చేశారు. గతంలోనే రెండింటిపై చర్యలు తీసుకున్నప్పటికీ మళ్లీ విక్రయాలు ప్రారంభించారు. దీంతో అధికారులు సోమవారం మూడింటిని మూసివేయించారు. మరోసారి నీటిని విక్ర యించవద్దని యజమానులను హెచ్చరించారు. కాగా జగద్గిరిగుట్టలో పదుల సంఖ్యలో అక్రమ నీటిప్లాంటు కొనసాగుతున్నాయి. కాగా జలమండలి కార్యాలయం ఎదుట బోర్ల నుంచి నీటిని తోడి అమ్మకాలు జరుపుతున్నారని, వాటిని కూడా పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 5 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో సోమవారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 27, వంకాయ 40, బెండకాయ 35, పచ్చిమిర్చి 55, బజ్జి మిర్చి 55, కాకరకాయ 45, బీరకాయ 35, క్యాబేజి 23, ఫ్రెంచ్ బీన్స్ 60, క్యారెట్ 35, కాలీఫ్లవర్ 23, దొండ 38, చిక్కుడు 75, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 25, క్యాప్సికం 50, ఆలుగడ్డ 38, కీర 28, దోసకాయ 17, సొరకాయ 13, పొట్లకాయ (1) 15, కందగడ్డ 45, ఉల్లిపొరక 35 , ఉల్లిగడ్డ 37, చింతకాయ–, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ (1) 8 నుంచి 11, చామగడ్డ 40, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 55, గుమ్మడికాయ 45, నిమ్మకాయ లు(12) 50 నుంచి 60, మునగకా య(1) 8 నుంచి 10, పచ్చిబఠాని–, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 200, వెల్లుల్లి 280, చింతపండు 140, కరివేపాకు 80 రూపాయలుగా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం

కుత్బుల్లాపూర్,ఆగస్టు 5 : మేడ్చల్ గుండ్లపోచంపల్లి చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్లపోచంపల్లి చెరువులో మహిళ మృతదేహం ఉందని స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహన్ని బయటకు తీశారు. మహిళ వయసు సుమారు 25 ఏండ్లు ఉంటుందని, మృతురాలి వద్ద ఏలాంటి ఆచూకీ దొరకలేదని పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ సూచించారు.

జూదగాళ్ల అరెస్ట్

జగద్గిరిగుట్ట, ఆగస్టు 5 : పేకాట స్థావరంపై సోమవారం పోలీసుల దాడులు నిర్వ హించి పలువురిని అరెస్టు చేశారు. జగద్గిరిగుట్ట పోలీసుల తెలిపిన వివరాలు.. ఆస్‌బెస్టాస్‌కాలనీ అమ్మనిలయం పార్కులో కొన్నాళ్లుగా కొంతమంది పేకాడుతున్నారు. సమచారం అందుకున్న బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు సోమవారం శిబిరంపై దాడు చేశారు. 11మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద రూ. 2.36 లక్షల నగదు, 10 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

రోడ్డు ఆక్రమణను అడ్డుకోండి..

చైతన్యకాలనీ ఫేజ్–2లో రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేస్తున్న ప్రీకాస్ట్

దుండిగల్, ఆగస్టు 5 : గాగిల్లాపూర్ గ్రామ పరిధి సర్వేనంబర్ 217, చైతన్యకాలనీ ఫేజ్–2లోని రోడ్డును కొందరు ఆక్రమిస్తున్నారని, వెంటనే అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు. చైతన్య కాలనలోని 23ఫీట్ల రోడ్డును కొందరు కబ్జా చేశారని చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. సుమారు 100గజాల రోడ్డు స్థలాన్ని ప్లాటుగా మలిచిన వ్యక్తి దానిని అమ్మిసొమ్ము చేసుకున్నాడన్నారు. అధికారులు విచారణ జరిపి ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

- కూకట్‌పల్లి జోన్‌లో 17 ఫిర్యాదులు

గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న డీసీ మల్లారెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 5 : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తామని జడ్సీ అపూర్వ చౌహాన్ తెలిపారు. సోమవారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 17 ఫిర్యాదులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 11, ఇంజినీరింగ్ విభాగానికి 2, శానిటేషన్ విభాగానికి 5 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి... పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పలు విభాగాల అధికారులు ఉన్నారు.

జంట సర్కిళ్ల కార్యాలయంలో...

కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 8 ఫిర్యాదులు వచ్చినట్లు డీసీలు కృష్ణయ్య, రమేశ్‌లు తెలిపారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో 1 ఫిర్యాదు (ఎంటమాలజీ విభాగం) రాగా... మూసాపేట సర్కిల్ పరిధిలలో 7 ఫిర్యాదులు వచ్చాయి. శానిటేషన్ విభాగానికి 3, టౌన్‌ప్లానింగ్ విభాగానికి 2, ఇంజినీరింగ్ విభాగానికి 1, ఇతరాలు 1 ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని, స్థానిక సమస్యలను అధికారులు దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్ కార్యాలయాల్లో..

కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్–గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో డీసీ నర్సింహ, గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో డీసీ మల్లారెడ్డి నేతృత్వంలో ఆయా విభాగాల అధికారులు ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో 16, గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో 4 సమస్యలపై ఫిర్యాదులు అందాయి. పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీలకు ఎంపిక

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రాలో ఈ నెల 6 నుంచి 8 వరకు జరగనున్న 26 సబ్ జూనియర్, 37వ జూనియర్, సీనియర్ మహిళల జాతీయ స్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీలకు హైదర్‌నగర్ డివిజన్ రిషి మహిళా కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినుల బృందం ఎంపికైంది. వీరు తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించినున్నారు. జాతీయ పోటీల్లోనూ విద్యార్థినులు ప్రతిభ కనబరచాలని కళాశాల సెక్రటరీ రాజశ్రీ ఆకాంక్షించారు. – మియాపూర్

ప్రశాంతినగర్‌లో చెత్తను తొలగించండి

శేరిలింగంపల్లి, ఆగస్టు 5 : కొండాపూర్ డివిజన్ ప్రశాంతినగర్ కాలనీలో చెత్తను తొలగించడంలో పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని వార్డు కమిటీ సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జంగంగౌడ్ సోమవారం సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఫంక్షన్‌హాల్స్ టెండర్ల స్వీకరణలో గందరగోళం

- సమయం ముగిసిందన్న అధికారులు
- కావాలనే అడ్డుకున్నారన్న దరఖాస్తుదారులు

మున్సిపల్ కార్యాలయం వద్ద టెండర్లు వేసేందుకు వేచిఉన్న ఔత్సాహికులు

దుండిగల్,ఆగస్టు 5 : నిజాంపేట్ మున్సిపల్ అధికారుల పనితీరు వివాదాస్పదంగా మారుతున్నది. కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లోని పుచ్చలపల్లి లీలాసుందరయ్య ఫంక్షన్ హాల్, మున్సిపల్ కార్యాలయ సమీపంలోని మల్లీపర్పస్ ఫంక్షన్‌హాల్‌తో పాటు బండారీ లేఅవుట్ కాలనీలోని కమ్యూనిటీ హాల్,బాచుపల్లిలోని కమ్యూనిటీ హాల్ నిర్వహణకు టెండర్లను స్వీకరించాలని మున్సిపాలిటీ పాలకవర్గం నిర్ణయించింది. ఈ క్రమంలో గతనెల 7న నోటిఫికేషన్ విడుదల చేయగా స్పందన రాలేదు. గోప్యంగా నోటిఫికేషన్ విడుదల చేశారంటూ ఆందోళన చేయడంతో జూలై 26న రెండోసారి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 5 సాయంత్రం 4 గంటలలోపు టెండర్లను దాఖలు చేయాలని పేర్కొంది. అయితే సోమవారం కొందరు ఔత్సాహికులు సాయంత్రం 4గంటలలోపే టెండర్ల పేపర్లను డ్రాప్ బాక్స్‌లో వేసేందుకు యత్నిస్తుండగా ఈఈ అడ్డుపడ్డారని, సమ యం మించిపోయిందని తమను టెండర్లు వేయనీయలేదని కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కావాలనే ఇలా వ్యవహరిస్తున్నారన్నారు. తమకు కావాలసిన వ్యక్తులకు టెండర్లను కట్టబెట్టేందుకే ఇలా చేస్తున్నారేమోననే అనుమానం వ్యక్తం చేశారు. సీసీ పుటేజీలను పరిశీలించాలన్నారు.

ఈ విషయమై నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు మాట్లాడుతూ ఔత్సాహికులను అడ్డుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. నిబంధనల ప్రకారమే టెండర్లు స్వీకరించినట్లు పేర్కొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత



చింతల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు చెక్కులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు

కుత్బుల్లాపూర్,ఆగస్టు 5 : సీఎం సహాయనిధి చెక్కులను సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశాల మేరకు చింతల్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో బాధితులకు సుమారు 247 చెక్కులను కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు లబ్ధిదారులకు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కృషి చేస్తున్నారని అన్నారు. భవిష్యత్‌లో నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలందిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రూ. 90.18 లక్షల విలువైన చెక్కులను బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు, బాధితులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పట్టించుకోవడం లేదు..

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 5 : కూకట్‌పల్లి జోనల్ ఆఫీస్‌లో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేసి ఆరు నెలలు గడుస్తున్నా... అధికారులు స్పందించడం లేదని కేపీహెచ్‌బీ కాలనీకి కట్టా నర్సింగరావు ఆవేదన వ్యక్తం చేశారు. కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ బ్లాక్‌నెంబర్ 74లోని కామన్ ఏరియాను ఓ వ్యక్తి రేకులు వేసి ఆక్రమించారని... దాంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, తొలగించాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆరు నెలలు గడుస్తున్నా జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించడం లేదన్నారు. ప్రజావాణి ఫిర్యాదులపై ఉన్నతాధికారులు దృష్టిని సారించి.. పరిష్కరించాలని, లేకుండా ప్రజావాణిపై ప్రజలకు నమ్మకం పోతుందన్నారు.

PUBLIC NOTICE

My client **Mr.Y.J.P.Narayana,** S/o.Late Y. Rama Krishnaiah, R/o.A-74, Steel and Mines Complex, Sri Nagar Colony, Khairtabad, Hyderabad-500073, Mob No.9866771351 is the absolute owner of all that the plot bearing No.34 admeasuring 287.5 sq. Yards and plot bearing No.33 admeasuring 100 sq. Yards total extent of 387.5 sq. Yards in survey No.21 1 situated at Aditya Nagar Colony, Madeenaguda Village, Serilingampally Mandal, Rangareddy District and in order to develop the said plots in to residential complex my client has executed a Regd. Development Agreement cum General Power of Attorney vide Doc No.8764/2021 Dated 29-04-2021 Regd.at R.O. Rangareddy in favour of **Smt. M.Sandhya Rani,** W/o.M.Vengala Rao, R/o.H.No.2-22-240-301, Savera Complex, Bhagya nagar Colony, HMT Sathavahana Road, Kukatpally, Hyderabad-500072 and in view of non-complying the terms of the agreement and continues absconding by the said builder and my client has issued a notice to cancel the said Development Agreement cum General Power of Attorney vide Doc No.8764/2021 Dated 29-04-2021 Regd.at R.O. Rangareddy . My client states that as per the terms my client is going to appoint the new builder for completing the construction work. If any Person or persons having any claim, right, or interest on the above property from the said builder and developer may contact undersigned with relevant documents within 15 days hereof, failing which my client will complete the construction with new builder and objections if any raised thereafter on behalf of previous builder Smt. M. Sandhyarani shall not be entertained and deemed to have been waived.

Sd/- **G.N. SATYANARAYANA, Reg.No. (680/1991)**
B. Hari Babu, N. Sudha Rani, Padma Polirathi
K.Varun Yadav, Karthik Potnuru, Advocates
Flat No. 101, First Floor, A.S. Raju Nagar Kaman, KPHB Main, Kukatpally, Hyderabad - 500 072
Cell : 9246100703/9618117703